క్లుప్తంగా

పాఠశాల భవన నిర్మాణానికి భూమిపూజ

లింగాల: మండల పరిధిలోని కొత్తకుంటపల్లిలో మన ఊరు–మన బడి పథకం ద్వారా నిర్మించనున్న పాఠశాల భవన నిర్మాణానికి శుక్రవారం పంచాయతీరాజ్ శాఖ డీఈ భాషునాయక్ భూమి పూజ చేశారు. గ్రామ సమీపంలోని నెల్లికొండపై ఉన్న ప్రభుత్వ స్థలంలో రూ.21.81 లక్షలతో చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పర్వతాలు, మాజీ సర్పంచ్ బాలరాజుగౌడ్, హెచ్ఎం రామస్వామి, బాలాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ

కల్వకుర్తిరూరల్: విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరాలని వైద్యురాలు రమ్య, కౌన్సిలర్లు సౌజన్య, చైతన్యలు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం జిల్లా నాయకులు ఆనంద్ గౌడ్ సమకూర్చిన పరీక్ష ప్యాడ్లను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి, ఉపాధ్యాయులు మంజుల, శ్వేత, జరీనాబేగం, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

కల్వకుర్తిరూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కరువయ్యాయని, విద్యార్థులకు నీళ్లచారు, పురుగుల అన్నం వడ్డించడం విచారకరమని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముకురాల పాఠశాలను కాంగ్రెస్ పార్టీ సభ్యులు సందర్శించారు. కార్యక్రమంలో నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్‌గౌడ్, సైదులు యాదవ్, తిరుపతి రెడ్డి, భరత్, ఉదయ్‌కిరణ్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవ మూర్తులకు పుష్పార్చన

బిజినేపల్లి: వట్టెం నారదగిరి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా లక్ష్మీ వేంకటేశ్వరస్వామి వారికి శుక్రవారం పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు తిరునగిరి నరసింహాచార్యులు స్వామివారికి ఉదయం ప్రాతరాధన, చతుస్నానార్చన, అర్చన, సేవాకాలం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రైవేట్ ఆస్పత్రుల ఆగడాలను అరికట్టాలి

కల్వకుర్తి: పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రుల ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అనిల్‌గౌడ్ శుక్రవారం జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాము తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

వెల్దండ: మండల పరిధిలోని చెర్కూర్‌లో ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేవతి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ రేవతి, ఉపసర్పంచ్ నర్సింహముదిరాజ్, డాక్టర్ అఖిల్, నాయకులు లాలయ్య, రాజు, చంద్రమౌళి, యాదయ్య, పూరి రమేష్, విజేష్, రాఘవేందర్, శేఖర్, చెన్నయ్య, చిత్తరంజన్‌దాస్ తదితరులు ఉన్నారు.

స్పెల్‌బీ కాంపిటేషన్‌లో విద్యార్థుల ప్రతిభ

కొల్లాపూర్: క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్పెల్‌బీ కాంపిటేషన్‌లో స్కాలర్స్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ప్రతిభ చాటిన పాఠశాలకు చెందిన మేఘన, ఉడుత సాయి సౌమ్య, హర్షితలకు క్లాస్‌మేట్ క్లబ్ సభ్యులు నగదు పురస్కారాలు అందజేశారు. కరస్పాండెంట్ రాముయాదవ్, ప్రిన్సిపాల్ సాయికృష్ణ, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

పాఠశాలలో 'అంబలి'

పెద్దకొత్తపల్లి: కొత్తయాపట్ల ప్రాథమిక పాఠశాలలో అక్షరం డెవలప్‌మెంట్ ట్రస్టు ఆధ్వర్యంలో అంబలి కేంద్రాన్ని కొల్లాపూర్ ఆత్మా చైర్మన్ సీతారాం ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షాకీర్‌పాష, ఉపసర్పంచ్ అజయ్‌కుమార్, అక్షర డెవలప్‌మెంట్ సంస్థ అధ్యక్షులు సురేశ్, శ్రీను, కృష్ణ పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

కొల్లాపూర్: మున్సిపాలిటీ పరిధిలోని బోయలపల్లికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని బీజేపీ నాయకులు కోరారు. ఈమేరకు ఆర్టీసీ డీఎం.రాజేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కాకి సత్యనారాయణ గౌడ్, జలాల్ శివుడు, శేఖర్‌గౌడ్, చంద్రశేఖర్‌రావు, బాలకృష్ణ, చందుయాదవ్, నవీన్, రమేష్‌గౌడ్ తదితరులున్నారు.

మిరపలో జాగ్రత్తలు

తాడూరు: మండలంలోని గుంతకోడూరులో రైతు మహ్మద్ బురాన్ సాగు చేసిన మిరప పంటను ఏఓ సాయిరమేశ్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. మిరప పంటకు సోకిన జెమిని వైరస్‌ను గమనించారు. తెగులు సోకిన మొక్కలను కాల్చివేయాలని, నివారణ కోసం బసెఫ్‌సిఫాని మందును ఎకరానికి 400 గ్రాములు, ఇమిడో క్లోరోఫైడ్ పిచికారీ చేయాలని సూచించారు. ఏఈఓ చంద్రప్రకాశ్ పాల్గొన్నారు.

సావిత్రీబాయి ఆశయసాధనకు కృషి

నాగర్‌కర్నూల్‌రూరల్: పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పిడికిళ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సుధాకర్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేశ్ గౌడ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్ పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలో శుక్రవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సింగల్‌విండో డైరెక్టర్ శేఖర్, వెంకటయ్య, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు మల్లేష్, నాయకులు లింగం, కృష్ణ, బాల్‌రాజు ఉన్నారు.

అచ్చంపేట రూరల్: పట్టణంలోని వివిధ సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే వర్ధంతిని నిర్వహించారు.

ఉప్పునుంతల: మండలంలోని వెల్టూర్ గ్రామ పంచాయతీ, ఉప్పునుంతల బాలుర ప్రాథమిక పాఠశాల, వెల్టూర్ న్యూమూన్ తదితర పాఠశాలల్లో శుక్రవారం పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


మన్ననూర్: సావిత్రిబాయి పూలే వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కోఆప్షన్ సభ్యుడు ఎంఏ రహీం ఇంటి వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాసులు, నాయకులు వెంకటరమణ, వెంకటయ్య, శివాజీ, సుధాకర్, చరణ్, శ్రీనివాసులు, రాజేంద్రప్రసాద్, అంబనారాయణ, రేణయ్య పాల్గొన్నారు.


వెల్దండలో సావిత్రిబాయిపూలే చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు



అచ్చంపేటలో నివాళులర్పిస్తున్న నాయకులు

ఏక కాలంలో రుణమాఫీ చేయాలి

బల్మూర్: ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన రైతు రుణమాఫీ పథకాన్ని ఏక కాలంలో చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేశ్యనాయక్ డిమాండ్ చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రం డిప్యూటీ తహసీల్దార్ పరుశునాయక్‌కు అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శ్రీరాంనాయక్, శంకర్‌నాయక్, బాలు, లక్ష్మణ్, సత్యనారాయణ్, కృష్ణయ్య, శ్రీను, కొండయ్య పాల్గొన్నారు.


వినతి పత్రం అందజేస్తున్న నాయకులు


రూ.2.69 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు


పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ పర్వతాలు

లింగాల: మండలంలోని అన్ని గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణాలకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం ద్వారా రూ.2.69 కోట్లు మంజూరైనట్లు పంచాయతీరాజ్ శాఖ డీఈ భాషునాయక్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కొత్తకుంటపల్లిలో సీసీ రోడ్డు పనులను డీఈ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు 56 సీసీ రోడ్డు పనులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సర్వతాలు, మాజీ సర్పంచ్ బాలరాజుగౌడ్, రాజు, జనార్దన్, శ్రీను పాల్గొన్నారు.

కూలీలందరికీ ఉపాధి కల్పిస్తాం

వెల్దండ: వేసవిలో కూలీలందరికి ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పిస్తామని ఎంపీడీఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బైరాపూర్‌లో కూలీలతో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో వ్యవసాయ పనులు తక్కువగా ఉండడంతో రైతులకు, రైతు కూలీలకు గ్రామంలోనే ఉపాధి కల్పిస్తామన్నారు. అనంతరం నర్సరీలను పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఏపీఏ ఈశ్వర్, టీఏలు లక్ష్మీదేవి, ఈసీ దేవేందర్‌గౌడ్, కార్యదర్శి లక్ష్మీ, ఫీల్డ్‌అసిస్టెంట్ శంకర్ తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాసులు

పాఠశాలల సందర్శన

పెంట్లవెల్లి: మండలంలోని జటప్రోల్, పెంట్లవెల్లి, మల్లేశ్వరంలలో జిల్లాపరిషత్, యూపీఎస్ పాఠశాలలను శుక్రవారం జిల్లా ఉపాధ్యాయుల బృందం తొలి మెట్టు కార్యక్రమంలో భాగంగా పరిశీలించారు. అందులో ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, వారంతరపు పరీక్షల నిర్వహణ రికార్డు, స్నాక్స్ రికార్డులను పరిశీలించి విద్యార్థుల నైపుణ్యతను పలువురు ఉపాధ్యాయులు అడిగి తెలుసుకున్నారు. జిల్లా బృందం ఉపాధ్యాయులు నిర్మల, శేఖర్‌గౌడ్, పాండు, నోడల్ ఆఫీసర్ బలరాంకృష్ణారావు, శ్రీనివాసులు పాల్గొన్నారు.


జటప్రోల్ పాఠశాల ఉపాధ్యాయులు

హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

అచ్చంపేట రూరల్: మన్ననూరు బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థిని నిఖిత మృతిని ఆత్మహత్యగా చిత్రీకరించారని, మృతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అంబేడ్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు పాత్కుల శ్రీశైలం డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహం ఆవరణలో పలు సంఘాల నాయకులతో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రిన్సిపాల్‌ను మాత్రమే బాధ్యులను చేస్తూ సస్పెన్షన్ చేయడం సరైంది కాదని, పాఠశాలల పట్ల పర్యవేక్షణ లేని ఆర్‌సీఓను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కాశీం, పాండు, అశోక్, అనీల్, సత్యం, విజయ్, పవన్, వెంకటేష్, సుధాకర్, ఆనంద్, ఏడుకొండలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్రీశైలం

కేఎల్‌ఐ కాల్వ పనుల పరిశీలన

వెల్దండ: మండల పరిధిలోని చెర్కూర్ గ్రామ శివారులో నిలిచిన కేఎల్‌ఐ కాల్వ నిర్మాణ పనులను శుక్రవారం తహసీల్దార్ చంద్రశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేఎల్‌ఐ కాల్వలో భాగంగా డీ–82కాల్వ తవ్వకాలకు చెర్కూర్‌లోని రైతు పొలాల్లో టేకు మొక్కలు ఉండడంతో పనులు నిలిచిపోయావన్నారు. రైతు నుంచి హామీ రావడంతో కేఎల్‌ఐ కాల్వ కాంట్రాక్టర్లు పనులను పూర్తిచేసేందుకు సిద్ధమవుతున్నారు. చెర్కూర్ వద్ద పనులు పూర్తి చేస్తే మాడ్గుల మండలం నాగిళ్ల వరకు కేఎల్‌ఐ సాగునీరు అందుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ శంకర్‌నాయక్, సిబ్బంది ఉన్నారు.

ముమ్మరంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం


వెల్దండలో ప్రచారం నిర్వహిస్తున్న యూనియన్ నాయకులు


ఓటరు స్లిప్‌లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

వెల్దండ: మండల పరిధిలోని కొట్ర, రాచూర్, పోతేపల్లి, వెల్దండలలో యూటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పాపన్న మాణిక్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం యూనియన్ నాయకులు ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి మాణిక్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి గెలిపించుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.

లింగాల: ఎమ్మెల్సీ అభ్యర్థి హర్షవర్ధన్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం ఎంపీపీ లింగమ్మ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రాథోడ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

మన్ననూర్: ఎంఎల్‌సీగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. శుక్రవారం అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ గిరిజన ఉన్నత పాఠశాల, ఆశ్రమ ఉన్నత పాఠశాల, ఉపాధ్యాయులను కలిసి అభ్యర్థించారు.

తెలకపల్లి: ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్‌టీయూ అభ్యర్థి అయిన గుర్రం చెన్నకేశవరెడ్డిని గెలిపించాలని పీఆర్‌టీయూ నాయకులు కోరారు. శుక్రవారం ప్రచారం నిర్వహించారు.

కందనూలు: ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాసం ప్రభాకర్‌ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు వస్పుల రమేష్, ఉపాధ్యాయులను కోరారు.

ఉప్పునుంతల: ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎస్టీయూ బలపర్చిన అభ్యర్థి బి. భుజంగరావునే గెలిపించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు మామిళ్ల సుదర్శన్ కోరారు. శుక్రవారం మండలంలోని కేజీబీవీ, పెనిమిళ్ల పాఠశాలల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

వెల్దండ: మండల పరిధిలోని రాఘయపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న దేవాలయ నిర్మాణానికి శుక్రవారం ఎంపీటీసీ మోతిలాల్‌నాయక్ రూ.51వేలు, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బుచ్చిరెడ్డి, గోపాల్‌నాయక్, వెంకటయ్య, బాల్‌రాజు, చెన్నయ్య ఉన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి విరాళం

కోడేరు: మండలంలోని బావాయిపల్లిలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠకు యువకులు అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్యక్షుడు సింగోటం రామన్నను కలిసి విగ్రహానికి విరాళం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ఆయన స్పందించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.30వేలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్, రాజన్న, రామన్న పాల్గొన్నారు.

కారు, బైక్ ఢీ.. ఒకరికి తీవ్ర గాయాలు

వెల్దండ: మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్‌బంక్ వద్ద శుక్రవారం సాయంత్రం హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై కారు, బైక్ ఢీకొనడంతో బైక్‌పై ఉన్న పల్లె కృష్ణయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల ప్రకారం.. వంగూర్ మండలం కొండారెడ్డిపల్లికి చెందిన పల్లె కృష్ణయ్య ఆమనగల్లు మండలంలో ఏపీఎంగా విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం విధులు ముగించుకొని బైక్‌పై కొండారెడ్డిపల్లికి వస్తున్నాడు. మార్గమధ్యలో వెల్దండ మండలంలోని భారత్ పెట్రోల్ సమీపంలో తిప్పారెడ్డిపల్లికి చెందిన వేణుగోపాల్‌రావు ముందువెళ్తున్న మరో వాహనాన్ని దాటే క్రమంలో ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కృష్ణయ్యకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ విషయంపై ఫిర్యాదు అందలేదని ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

వెల్దండ: మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలకు శుక్రవారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీనునాయక్, సాజ్యానాయక్, నాయకులు తదితరులు ఉన్నారు.

తాడూరు: మండలంలోని బలాన్‌పల్లికి చెందిన కృష్ణయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో మెరుగైన వైద్యం చేయించుకోలేక సతమతమవుతున్న తరుణంలో ఎంపీపీ శ్రీదేవి చొరవ కారణంగా ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి స్పందించి మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 2లక్షల ఎల్‌ఓసీ లెటర్ మంజూరు చేయించారు. ఈ ఎల్‌ఓసీ లెటర్‌ను శుక్రవారం ఆ కుటుంబానికి అందజేశారు.

విద్యార్థులకు రాగిపాయసం

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ బాలికల ఉన్నత పాఠశాలలో అన్నపూర్ణ ట్రస్ట్ ద్వార విద్యార్థులకు శుక్రవారం ట్రస్ట్ కొల్లాపూర్ ఇన్‌చార్జ్ అర్జున్‌గౌడ్ రాగిపాయం అందజేశారు. కార్యక్రమంలో వాణి, రేవతి, అర్జున్‌గౌడ్, అరుణ పాల్గొన్నారు.

గోదాంకు త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

లింగాల: మండల కేంద్రంలో వంట గ్యాస్ సిలిండర్లు నిల్వ ఉన్న గోదాంకు శుక్రవారం తృటిలో పెను ప్రమాదం తప్పింది. గోదాం చుట్టూ పక్కల ఉన్న ఎండు గడ్డి, చెత్తాచెదారానికి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోవడంతో సిలిండర్లు నిల్వ ఉన్న గోదాం చుట్టూ మంటలు చెలరేగాయి. వెంటనే అచ్చంపేట అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో సిబ్బంది అగ్ని మాపక యంత్రంతో వచ్చి మంటలను అదుపు చేశారు.

గిరిజనులకు హక్కు పత్రాలు ఇవ్వాలి


వినతిపత్రం ఇస్తున్న గిరిజన సంఘం నాయకులు

కొల్లాపూర్: పోడు భూములు సాగుచేసుకుంటున్న గిరిజనులు అందరికీ భూమి హక్కు పత్రాలు ఇవ్వాలని కోరుతూ గిరిజన సంఘం నాయకులు ఆర్డీఓ హనుమనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్‌నాయక్ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా గిరిజనులు పోడు భూములు సాగుచేసుకుంటున్నారని, వారికి జీవనాధారంగా ఉన్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని ఆయన అధికారులను కోరారు. కార్యక్రమంలో నాయకులు భాషనాయక్, రాముని నాయక్ తదితరులున్నారు.

పరామర్శ

తాడూరు: మండల కేంద్రానికి చెందిన బెల్లి శివ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు నాగం జనార్దన్‌రెడ్డి ఆయనను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

కల్వకుర్తిరూరల్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీపీ మనోహర పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మహిళా పంచాయతీ సిబ్బంది, మండల పరిషత్‌లో పనిచేసే మహిళా ఉద్యోగులు మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు.

అచ్చంపేట: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని వాసవీ కన్యాక పరమేశ్వరీ కల్యాణ మండపంలో వివిధ వర్గాల మహిళలు, మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. మార్కెట్ చైర్మన్ అరుణ, సంధ్యారాణి, సాయిజ్యోతి, సీతాజానకి, సుశీల, తేజస్విని, సుచరిత, శ్వేత ఉన్నారు. విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షుడు వెంకటేశ్వరశర్మ ఉన్నారు.

ఉప్పునుంతల: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కాంసానిపల్లిలో శుక్రవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మహిళా ప్రజాప్రతినిధులు, ఉద్యోగులను సన్మానించారు.



కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ మనోహర

నూతన కమిటీ ఎన్నిక

అచ్చంపేట రూరల్: పట్టణంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉప్పునుంతల లింగాచారి, కార్యదర్శిగా రేసోజు మదనాచారి, కోశాధికారిగా కాసోజు వీరాచారి, గౌరవ అధ్యక్షుడిగా మల్లాచారి, బాలస్వామి, వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసాచారి, పర్వతాలు, సహాయ కార్యదర్శులుగా వినోద్, రవి, నాగార్జున, పవన్, శివ, సహాయ కోశాధికారులుగా కృష్ణమాచారి, శేఖరాచారి, ప్రచార కార్యదర్శులుగా రేసోజు సాయిబాబు, భీమాచారి, సహజానందం, గౌరవ సలహాదారులుగా విష్ణుమూర్తి, కుమారాచారి, చంద్రశేఖర్, చంద్రమౌళి, సతీష్, విశ్వేశ్వరాచారి, ఉమాశంకర్, గోపాలాచారి, రమేష్, మహేష్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అలాగే మహిళా కమిటీ అధ్యక్షురాలిగా కపిలవాయి కల్పన, ప్రధాన కార్యదర్శిగా కపిలవాయి అర్చన, కోశాధికారిగా కోలంటి విద్యావతిని ఎన్నుకున్నారు.

అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

చారకొండ: మండలంలోని దళితబంధు పథకంలో జరిగిన అక్రమాలు, పథకం అమలుపై సంబంధిత ఉన్నత అధికారులతో సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ అధ్యక్షుడు మల్లెపల్లి జగన్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ జయసుధకు దళితబంధుపై యూనిట్ల పంపిణీలో అక్రమాలకు పాల్పడినట్లు వెలువడుతున్నాయని వినతిపత్రం ఇచ్చారు. బాధ్యులైన వారిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతిలో పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్‌రాం గౌడ్, నాయకులు వెంకట్ గౌడ్, మహేందర్, శంకర్ గౌడ్ ఉన్నారు.



వినతిపత్రం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్లేస్కూల్ విధానంపై శిక్షణ

అచ్చంపేట: అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ టీఎల్ఎం ఉపయోగించి పిల్లల అభివృద్ధి, స్థాయిలను ఇంకా మెరుగుపర్చాలని సీడీపీఓ దమయంతి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలకపల్లిరోడ్డులోని ఏడబ్ల్యూసీలో ఏగ్రేడ్ టీచర్లకు ప్లేస్కూల్ విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్ తయారు చేసి నెలవారీ అంశాలు, టైం టెబుల్ ప్రకారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నేర్పించాల్సి ఉంటుందని చెప్పారు. దీనిపై ఏసీడీపీఓ, సూపర్‌వైజర్లు మానిటరింగ్ చేయాలని సూచించారు. రాబోయే విద్యా సంవత్సరం నుంచి ప్రతి అంగన్‌వాడీ కేంద్రాల్లోని 3నుంచి 6 ఏళ్ల పిల్లలకు ఎల్‌కేజీ, యూకేజీ విద్య అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు విజయ, మణెమ్మ, సువర్ణ, సునీత, రాజేంద్ర, రాధికలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీడీపీఓ దమయంతి

ఆటవస్తువుల పంపిణీ




పెద్దకొత్తపల్లి: మండలంలోని సాతాపూర్ ఉన్నత పాఠశాలలో వాసవీ క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షురాలు గాయత్రీ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు ఆట వస్తువులను వనిత క్లబ్ అధ్యక్షురాలు గువ్వల సువర్ణ పంపిణీ చేశారు. వనిత క్లబ్ సెకరెట్రీ గుంత హైమావతి, కోశాధికారి జనుంపల్లి పద్మ, వాసవీక్లబ్ అధ్యక్షులు చంద్రమౌలి, సుధాకర్, ప్రవీణ్, మల్లేశ్, ఉమాదేవి పాల్గొన్నారు.

వేలంపాట వాయిదా

తెలకపల్లి: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద శుక్రవారం పశువుల సంత వేలం పాట నిర్వహించారు. 2023–24 సంవత్సరానికి పశువుల సంత, తైబజారు, పశువుల సంతలో పేడ వంటి వాటికి వేలం పాట నిర్వహించగా పశువుల సంత, పశువుల సంతలో పేడ, తైబజారు వేలానికి ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధరలు రానందున వాటిని వాయిదా వేస్తున్నట్లు సర్పంచ్ సురేఖ తెలిపారు. ఈనెల 14న మంగళవారం తిరిగి వేలం పాట నిర్వహిస్తామని, ఆసక్తిగల వారు డీడీలు తీసి 13వతేది సాయంత్రం వరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇవ్వాలని సర్పంచ్ సూచించారు. డీడీలు చెల్లించిన వారు మంగళవారం వేలం పాటలో పాల్గొనాలని పేర్కొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ


తాడూరులో..


కోడేరులో విద్యార్థులతో ఉపాధ్యాయులు

తెలకపల్లి: విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో సిద్ధార్థ మోడల్ పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు.

వెల్దండ: మండల పరిధిలోని పెద్దాపూర్‌లోని రామన్ కాన్వెంట్ స్కూల్‌లో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు.

లింగాల: మండల పరిధిలోని కోమటికుంట ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. అలాగే జీల్గుపల్లితండా ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం అపర్ణరెడ్డి, అంగన్‌వాడీ టీచర్ కౌసల్య పాల్గొన్నారు.

బల్మూర్: బాణాల ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు.

కోడేరు: మండల కేంద్రంలోని ప్రగతి విద్యానిలయం పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజు, రామకృష్ణ, మాయారాజీవ్, ఉపాధ్యాయులు జరినాబేగం, జ్యోతి, దీప, హైమావతి, మాధవి, సంధ్యరాణి, మమత, షమీనా, అబీబా, భారతి, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

తాడూరు: మండలంలోని యాదిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. విద్యార్థులను ఎంఈఓ భాస్కర్‌రెడ్డి, హెచ్ఎం అర్జున్‌లు అభినందించారు.